

# ఎప్పుడేలు

— "జీవవ్యం"

మొన్న మేలో బి. ఇ. పాసై, ఇంకా ఉద్యోగం రాకపోవడం చేత, ఇప్పట్లో రాదనే ధీమా ఉండటంచేత, హాయిగా తిరిపిగా గడపాలని పిన్ని గారింటికి వచ్చి వారం రోజుల్నించి అక్కడేవుంటూ ఈ మధ్యనే ముక్కుచివర చిన్న మరుపు వేసిన రాజారావు పేముకుర్చీలో ధ్యాన ముద్రలో ఉన్నాడు. వేసంకాలం మధ్యాహ్నం...

రాజారావు ధ్యానమంతా ఆ ఇంట్లోనే మరో వాటాలో అద్దెకు ఉంటున్న వాళ్ళమ్మాయి (వారం రోజుల్నించి వీధిగది కిటికీలో కూర్చుని స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలకై ఎదురుచూస్తున్న) వసంత గురించి. రాజారావు ఈ వారం రోజుల్లోనూ ఆమె గురించి రెండు వేల గంటలు ఆలోచించాడు. నిజానికి అంత తక్కువ వ్యవధిలో అంత ఎక్కువ ఆలోచించగలిగినందుకు అతను తనని తాను అభినందించుకుని ఉండాల్సింది; కాని అలాంటిదేమీ జరగలేదు. ఈ వారం రోజుల వసంతనుగురించి ఆలోచనా తను వసంతగురించి ఆలోచించకుండా ఉండె డానికి చేసిన ప్రయత్నమేనని అతనికి తోచింది.

వసంత రాక్షసి. తను చవట.

తను ఎంతో చవట. అంచేతే చూడగానే వసంతని ప్రేమించాడు.

రెండుజెడల అమ్మాయే కావచ్చు. అయితే మాత్రం?

రాక్షసులు రెండుజెడలు వేసుకోలేరనా? వేసుకోగలరు.

బాధతో అతని మొహం నిప్పులమీద నెయ్యిగానే మెలికలుతిరిగే అప్పడంలా అయిపోయింది. అతనికి వెంటనే వసంత మొహం గుర్తొచ్చింది. తను ఆ మొహాన్ని ఒక్కసారే చూశాడు. అదీ వారంరోజుల క్రితం తను సూట్‌కేసుతో వచ్చి ఆ ఇంటి వీధితలుపు తట్టినప్పుడు.

అప్పటికే తెలవారుతోంది. తను రెండు సార్లు తలుపుతట్టి మూడోసారి తట్టబోతుండే తలుపు వెనక్కి వెళ్ళిపోవడం మొదలెట్టింది. తలుపులు బార్లా తెరుచుకున్నాయి. ప్రయత్నం లేకుండా అతని నోరుకూడా తెరుచుకుని అలానే ఉండిపోయింది.

వసంత!

తను పిన్ని ఇంటికి రాగానే తలుపు తెరిచి, రానిచ్చిన వసంత.

ఆతర్వాత వారంరోజుల్లోనూ మళ్ళీ మొహం చూపించని శిలాహృదయ!

అంతే. అప్పుడు ఒక్కసారి చూశాడు తను. ఇంతకాలం ఆ మొహాన్నీ, అప్పుడే నిద్రలేచి రావడంచేత చెదరగా, అద్భుతంగావున్న ఆమె ఆకారాన్నీ ఎలాగో జ్ఞాపకం తెచ్చుకుంటూ గడిపాడుతను. మళ్ళీ కంటపడలేదు ఆ మొహం.

అద్దెఇల్లు అవునా? స్నానాలకీ, కుళాయికీ, బట్టలు ఆరెయ్యడానికీ ఇంకా ఎన్నో పనులకీ పెరట్లోకి రావలసిందే గామరి. ఎప్పుడొస్తోందో, ఎప్పుడు మాయమైపోతోందో! ఒక్కసారి తనకి కనపడలేదు. కోపంతో, ఉక్రోషంతో కుమిలిపోయాడు అతను.


తనకి కనపడకూడదా? అంత సిగ్గయితే హైస్కూల్‌కి వెళ్ళి ఎలా చదువుకుంది అంట? అడిగేవాళ్ళు లేకపోతేసరి!

సిగ్గుకాదని తేల్చుకున్నాడు రాజారావు. 'అది సిగ్గంకాదు. పొగరు. తను అందమైందని గొప్ప. ఎంత తెలివైనదాన్నో చూశావా? నీకంటపడకుండా వారంరోజులు ఈ ఇంట్లో మసిలాను అని చెప్పుకోవాలని!'

వసంతకి తనంటే ప్రేమలేదని ఏనాడో అనుకున్నాడు అతను. 'ప్రేమలేకపోవడమే కాదు. దారుణమైన అసహ్యంకూడాను' అనుకున్నాడు. ఎంత భయంకరమైన ఊహ! అతని గుండెలు గుబగుబలాడాయి. ఎందుకో తనంటే...

"ఆఁ. అంతే. ఆమెకి సినీపురుషులాగో, ఈగలాగో కనిపించాను కాబోలు. ఈ దేశంలో





రైల్లో నూటవీభై మైళ్ళు ప్రయాణం చేసిన ఏమనిషి, రైలుదిగ్గానే హీరో నాగేశ్వరరావులా ఉంటాడనికి ఎవ్వడూ, ఆఖరికి నాగేశ్వరరావుకూడా ఉండడు. అయితే అంచేత ఇంకెప్పుడూ ఇతనింతే, పరమ అసహ్యంగా డోకొస్తూ ఉంటాడు అని నిర్ణయించెయ్యడమే?...తనకిమల్లే హాయిగా, బామ్మదగ్గర కూమని ముద్దుగా తినిపించిన అన్నంతిని ఎనిమిదికూడా కాకుండా వాకిట్లో మంచంమీద బజ్జుకుంటే నేనూ బాగానే ఉంటాను...'

అతను వెంటనే లేచి అద్దంలో చూసుకున్నాడు. తన మొహాన్ని తనే ముద్దుపెట్టుకోవాలనిపించింది. ముక్కుచివర చిన్న కురుపు ఉందనుకో. అయినా ఫరవాలేదు. వెంటనే అతనికి ఉక్రోషం వచ్చింది. ఇలాంటి మొహం ఉన్న తనని వసంత పురుగులా చూస్తోంది 'ఇలాంటి మొహం ఏపుగుకి ఉంటుందనుకుంటా' అనుకున్నాడు ఏడుపు గొంతుతో.

ఆరోజున - తలుపు తెరుచుకోగానే ఎదురుగా ఆమె! అప్పుడే చిగిర్చిన లతలాంటి ఒళ్ళు. చివర పువ్వులాంటి లేత మొహం. రెండు జెడలు వెంటనే వెనక్కి తిరిగింది. రెండు జెళ్ళలోనూ ఒక జెడని ఉన్న రిబ్బన్ ముడి ఊడి తోకలా వేలాడుతోంది. తల్లో వడిలిపోయిన మల్లెలు... అంతే. ఆ తర్వాత మళ్లీ కనపళ్ళేదు.

పేపర్ బోయ్ పత్రిక గుమ్మంలో పడేశాడు. రాజారావు గుండెలో ఆశలు చిగిర్చాయి. వసంత రిజల్ట్స్‌కోసం రాదూ, అప్పుడు చూడచ్చు అని— రాలేదు.

ఏడుపు దిగమింగుకుని పేం కుర్చీలో పడుకుని గట్టిగా చదవడం మొదలెట్టాడు. “క్రికెట్. భారతజట్టు ఓటమి. జైల్లో దొంగకి తేలుకుట్టిన వైనం. ఆంధ్రా వర్సిటీ. స్కూల్ ఫైనల్ పరీక్షాఫలితాలు...మా దేశం పోస్టు చెయ్యాని ఈ తరం...” ఓ కంట్లో వసంత ఒస్తుందేమోనని చూస్తున్నాడు. కన్నునొప్పి పెట్టింది, కాని వసంత రాలేదు. వరండాలోంచి వంటింట్లో పిన్నిదగ్గరికి వెళ్లి ఉంటుంది.

“అబ్బాయి చదువుతున్నాడు. వెళ్ళి చూసుకో,” అంటోంది పిన్ని. వసంత జవాబు వినపడదు. పిన్ని గట్టిగా అంటోంది “రాజా! ఈ నెంబరు చూడరా... ఎంత...ఇరవై వేల రెండువందల ఏడు.”

రాజారావుకి ఒళ్ళు మండింది. వెంటనే ఆ నెంబరు ఉందని చూసేశాడు. పైకిమాత్రం 'ఎందుకు పిన్నీ. తరవాత చూడచ్చు' లే అన్నాడు... “ఒక్కసారి ఇటు రాకూడదూ? తనకేనా అంత పట్టుదల ఓహో! ఇలాంటివాళ్లని చాలామందిని చూశాం” వెంటనే అతనికి గుర్తొచ్చింది. అలాంటివాళ్ళని తనెప్పుడూ చూడలేదని! వసంతలాంటి అమ్మాయిని తనింతవరకూ చూళ్ళేదు. ఇప్పుడు ఖర్మకాలి చూశాడు, అనుభవిస్తున్నాడు.

ఎదురు చూశాడు-బిక్కమొహం వేసుకుని వసంత వస్తుందని. ఆ మూడ్‌లో వసంత ఎంత అద్భుతంగా ఉంటుందో!

అతని ఊహ అతనికే మిగిలింది. బిక్కమొహంతో కాకుండా, ఏ మొహంతోనూ రాలేదు వసంత. రాజారావు కోపం నషాళం అంటింది. కళ్లనీళ్లు తిరిగాయి. అంత అందమైన శరీరంలో ఎంత క్రౌర్యం! రాక్షసుల్లో కూడా అందమైనవాళ్ళుంటారని అతనికి గుర్తొచ్చింది.

ఏడుపుగొంతుతో “ఆ నెంబరుఉంది పిన్నీ! ఎవరిది అది? గోపాలంమావయ్య కొడుకు భైరవమూర్తిదా?” అని ఊరుకున్నాడు.

# ★ ఎర్ర తేలు

కాత కొనసాగించేను. కాని పోలేదు.

ఇరవై ఆరు మైళ్ళు పాటపాడుతూ పరుగెత్తిన మనిషిలా అలసిపోయి, మంచంమీద పడుకుని 'ఓ ఎస్సెస్సెల్సీ పాసైన 'బాపు గీసిన బొమ్మా!' నీ హృదయంమాత్రం కవి ప్రసాద్ రాయ్ చౌధురీ చెక్కలేక విసిరేసిన నల్లరాయికదా!' అనుకుని నిట్టూర్చాడు. అతనికి 'నిస్తా్రణ' వచ్చింది!

* * *

సగం నిద్దర. మగతగా పడుకుని ఆలోచిస్తుంటే హాయిగా, ఉక్కగా ఉంది. లాతుసి వసంతికి రాతుసవివాహమే తగింది అని రాజారావు అనుకున్నాడు. తను వసం మోద కూర్చో పెట్టుకుని ఎత్తుకు ంతి నాన్న, ంధువులు వెంట చేతికందిన వసువులతో తనని కొట్ట ానికి ప్రయత్నించడం, తను దెబ్బల్ని లెక్కచెయ్యక పొలాల్లోంచీ, కాలువల మించీ సైకిల్ తొక్కడం, చివరకి సైకిల్ పంచకళ్యాణిగా మారిపోయి తొక్కకుండానే వెళ్ళిపోవడం......ఊహించుకుంటుంటే అదంతా సరిగా ఎడిట్ చెయ్యని జానపద సినీమా చూస్తున్నట్లుంది.

ఆమైకొన్ని చీలుస్తూ పిన్ని మాట వినపడింది. "తేలర్రోయ్...రాజా ఇటురారా! తేలొచ్చింది. అమ్మో ఎంతుందో...పాతిక ాగ..." పిన్ని ఎంతో హుషారుగా "మా రెయ్యెచ్చాడా-రాజా!..." అని పిలుస్తున్నట్లు పిలిచింది.

రాజారావు బద్ధకంగా లేచి పరుగెత్తాడు. న్ని చిన్న గంగాళంలోకి వంగి చూస్తోంది తేలు గంగాళం లోపల గోడ మీద ఉంది. గోధుమనూక తీద్దామని వస్తే దాంటో ఉంన్న మాట.

పిన్ని కూతుళ్ళు వసంత చిన్న తమ్ముడు కర్రలూ, చెప్పులూ, నాపరాళ్ళూ తీసుకుని వచ్చారు. ఆయుధాలేం పనికిరావని వెంటనే కనిపెట్టాడు రాజారావు. లోపలున్న తేలు కొడ్తే, చచ్చి గోధుమనూకలో పడుతుంది.

అంచేత వెంటనే చీపురులోంచి ఒపుల్ల తీసి విరిచి, దాంతో తేలుని బయటకి ఈడ్చాడు. పుల్లతో దానితోకని నేలకి నొక్కి పెట్టి ఉంచాడు. పిన్ని ఆ గోధుమనూకని తీసుకుని వెళ్ళిపోయింది.

"ఇదిగో దీంతో కొట్టు అన్నయ్యా..." పిన్ని కూతురు పెంకుముక్క ఇచ్చింది. వాళ్ళంతా చుట్టూ మూగి తేలుని చూస్తున్నారు.

రాజారావుకి ఆ ఎర్ర తేలుని చూడగానే వసంత గుర్తొచ్చింది. ఎంతో నాజూగ్గా ఉంది ఆ తేలు.

చాలా మంది తేలుని చంపే ఉంటారు, కాని ఇంత మానవజాతిలోనూ తేలుని చూసినవాళ్ళు అరుదు. ఎందుకంటే మనుషులు తేలుమీద కసితో అది ఒకంటపడి ఇంకొ రెండో కంటికి అనకుండానే దాన్ని పచ్చడిచేసేస్తారు. అప్పుడింక చూడ్డానికేమీ ఉండదు.

రాజారావు మాత్రం పుల్లతో నేలకి నొక్కి ఉంచి ఆ తేలుని చూస్తూ ఉండిపోయాడు. ఆతేలు ఎంత లలితంగా ఉంది- పదిహే నేళ్ళ అమ్మాయిలా! కుడుతుందనే ఒక్క దుర్గుణం ఉండటంచేత మనుషులు దాని అందాన్ని నిర్లక్ష్యం చేశారు. వసంతి తేలులా కొండితో కుట్టలేదు కాని, తనని అంతకంటే ఎక్కువే బాధించింది. ఈ తేలు ముద్దొస్తూ ఉంది.

పిన్ని గంటె కడగడానికి అలావెళ్తూ 'ఇంకా చంపలేదుట్రా. అది మీ కేసో ఆటబొమ్మలా వుంది. ఎప్పుడో కుట్టి పారిపోతుందిలెండి' అంది. రాజారావు గట్టిగా (వసంత వినాలని) 'తేలు నన్ను కుట్టదు పిన్నీ! నేను వృశ్చిక లగ్నంలో పుట్టానట. అంచేత స్వజాతి అభిమానం', అన్నాడు. పిన్ని నవ్వుతూ 'నిజమే. అభిమానంతో ముద్దు పెట్టుకుంటుందిలే' అని వెళ్ళిపోయింది. రాజారావుకి మళ్ళీ వసంత గుర్తొచ్చింది. వెంటనే బ్రహ్మాండమైన ఐడియాకూడా వచ్చింది.

వెంటనే పాపని దారబ్బండి తెమ్మని, తెచ్చాక దారంతెంపి జాగ్రత్తగా తేలు తోకకి కొండెకి కొంచెం పైన కట్టేశాడు. దారం చివర పట్టుకుని వరండాలోకివెళ్ళాడు. పిల్లలు సంతోషంతో కేరింతాలు కొట్టారు. తేలుని ఎవరూ దారంతో కట్టగా చూసి లేరు వాళ్ళు. తేలుని పచ్చడిచేస్తారనీ, కాని ఆపచ్చడి ఎవరూ తినరు అనీ మాత్రమే వాళ్ళకి తెలుసు. ఇప్పుడు రాజారావు దారంతో తేలుని బంధించడం వాళ్ళంతో మెచ్చుకున్నారు.

తోకకి తాడుకట్టిన తేలు హుషారుగా ఉండదు; మనం దగ్గరికెళ్ళి కొండిని ముట్టుకున్నా కుట్టాలనికూడా దానికి తోచదు. ఎంతసేపూ దానికి తప్పించుకోవాలనే ఉంటుంది. దానికి మామూలుసమయాల్లో మనుషుల్ని కుట్టడమే హాబీ; మనిషిని కుట్టకుండా పోనిస్తే దానికి తోచదు; మనస్సు అదోలా అయిపోతుంది. కాని కట్టేసినప్పుడు తప్పించుకు పోవడమే దాని పరమార్థం. ఆ సమయంలో అది తన జీవితలక్ష్యమైన మనుషుల్ని కుట్టడంకూడా మరిచిపోతుంది.


రాజారావు దాన్ని ఎంత ఏడిపించాలో అంతా —పించాడు. దాన్ని ఆ గచ్చు నేల మీద మైళ్ళకొద్ది పాకించాడు; విడిచేసి స్వేచ్ఛవచ్చిందని నమ్మకం కలిగించి పారిపోతుంటే మళ్ళీ ఆపేసేవాడు. దారానికి చివర బరువులుకట్టి దాన్ని లాగించాడు. అదంతా పిల్లలకి బ్రహ్మాండంగా ఉంది. వాళ్ళు తేలుకి చాలాదగ్గరగా చేతులుపెట్టడం వగైరాపనులు మొదలెట్టారు.

'అరే అంత దగ్గరకు రాకురా. కుట్టేస్తుంది,' అని గోపీకి గట్టిగా వార్నింగ్ ఇస్తూ నేఉన్నాడు రాజారావు. అతని ఆశ ఆ 'ప్రమాదం'నించి తమ్ముణ్ణి రక్షించుకోడానికైనా 'ఆమె' రాదా అని.

అరగంట గడిచాక తెలిసింది ఆమె రాదని.

అలాంటప్పుడే చిరాగ్గా ఉంటుంది. అలాంటప్పుడే మనుషులు వేదాంతులూ, దుర్మార్గులూ అయిపోతారు. సుమతీశతకం రాసినమనిషికి వసంత తెలీదు; తెలిస్తే 'అక్కరకురాని చుట్టము...' పద్యంలో వసంతికికూడా చోటిచ్చి ఉండేవాడు; ఆ మాటకొస్తే పద్యమే ఆమెతో మొదలెట్టేవాడు.

తేలు అంటే మనుషులకి మోజు అని రాజారావుకి తెలుసు. వాళ్ళ ఇంట్లో గోడ గడియారంలో దూరేసి పెండ్యులంమీద ఉయ్యాలలూగే తేలుని చూడ్డానికి ఎక్క

డెక్కణ్ణించో వచ్చేవారు మనుషులు! ఓ రోజుని ఏకంగా ముగ్గురొచ్చారు.

"ఎవరికోసమండి..."

"పెద రాజారావుగారిల్లిదేనాండి..."

"ఊఁ. ఎవరు కావాలి? మా నాన్నగారు ఓ గంటలో వస్తారు. కూచోండి."

"అహాఁ. ఎందుకులెండి..." అని వాళ్లు మొహమాటపడ్డారు. కొద్దిక్షణాలు గడిచాక వాళ్లలో సాహసి "గంటలు కొట్టే గడియారం..." అని మొదలెట్టాడు.

తనకి అర్థం అయిపోయింది. వెంటనే గొప్పగా 'మీరు తేలుని మాడ్డానికి వచ్చారా? రండి చూపిస్తా,' అని తీసుకెళ్లి చూపించాడు తను. పెండ్యులం బాబ్ మీద ఉంది చిరంజీవి సౌభాగ్యవతి ఎర్ర తేలు. ఉయ్యాలా ఊగుతున్నాననుకుంటోంది.

కాని ఈ వసంత తేలుని ఏమీ ఖాతరు చెయ్యదు 'పోజ్' అనుకున్నాడు రాజారావు. 'ఎంత రెండు జెడలయితే మాత్రం– తేలుని మాస్తే నే అరిగిపోతుందా? అయ్యో అయ్యో...'

తలుపవతల గాజులచప్పుడు. వసంతే. ఎందుకంటే వసంతబొమ్మకి గాజులులేవు.

వచ్చింది!

గోపిని లాక్కుపోడానికి.

'ఎంగుకో అంగుకు. మొహం చూపించకుండా ఎలా వెళ్తుందో చూస్తాను ఈసారి.'

అయినా 'ఎఫెక్ట్'కోసం "గోపీ! అలా వేలు దగ్గర పెట్టావంటే పుటుక్కున కుట్టేస్తుంది తెలుసా?" అన్నాడు.

వసంతి రాదేం?—

అతనికి తల కొట్టేసినట్లైంది. ఊరించి ఆశపెట్టి గిరి ఏడిపిస్తోంది. 'విళ్ల గోత్రం ఏమిటో చెప్మా! కర్కోటక అని కాదూ పిన్ని చెప్పింది' అనుకున్నాడు.

అతను ఆశ వదులుకున్నాడు. తెరిపిగా ఉంది.

పిన్ని కాఫీకి పిలిచింది. దారం గోపి చేతుల్లో పెట్టి "జాగ్రత్త, విడిచేవా? కరిచేస్తుంది," అని వెళ్లిపోయాడు. పిన్ని కాఫీకి ముందు రెండు గారెలుకూడా ఇచ్చి తినమంది. వసంత 'పరీక్షైందని' వాళ్లబొమ్మ చేసి ఇచ్చిందిట. అతను ఆ గారెలు కుంకుడుకాయలు తింటున్నవాడిలా తిన్నాడు. తన శత్రువు వసంత పరీక్షపాసై ఈ గారెలు చేయించుకుందిట! కాఫీ మామూలుగానే తాగాడు.

అతనికి లైబ్రరీలో తను చదవని ఖరీదైన వేదాంతపుస్తకాలు గుర్తొచ్చాయి. సీరియస్‌గా ఉంటాయని వాటిని తను ముట్టుకోనైనా లేదు. కాని అవి చదివిఉంటే తను వసంతని చూసినా ప్రేమించకపోను. ఈ బాధంతా తప్పిఉండేది. ఇప్పుడు బుద్ధొచ్చింది. తనుకూడా పెద్దవాడయ్యాక ఓ పెద్ద పుస్తకం రాసేస్తాడు. అందులో మొదటి వాక్యం "వసంతని బుద్ధున్నవాడెవడూ ప్రేమించడు..." పిన్ని మళ్లీ కాస్త కాఫీ పోసింది. అదికూడా తాగేసి లేచి నిలుచున్నాడతను. కిటికీలోంచి వరండాలోకి చూశాడు. అంతే. నీరైపోయాడు.

వసంత తేలుతో ఆడుతోంది.

వసంత ఇంత అందంగా ఉంటుందా!


తను వారంరోజుల క్రితం చూశాడు. మళ్లీ ఇప్పుడు చూస్తున్నాడు.

తను ఇన్నాళ్లూ జ్ఞాపకం ఉంచుకున్న వసంతకీ, ఈమెకీ పోలికేలేదు. రోజురోజుకీ ఆమె ఊహాచిత్రం మారిపోయింది. తన తప్పేంలేదు. తప్పు ఎవరిదైనా ఉంటే అది వసంతదే. తనని ఎందుకంత మురిపించి, తరవాత ఏడిపించాలి?

తను వస్తే వసంత పారిపోతుందనే భయం ఉన్నా అతను వరండాలోకి వెళ్లాడు. దారం ఉందికదా అనే ధీమాతో వసంత ఆ తేలుని గడపకింద తూములోకి వెళ్ళనిచ్చింది.

(55-వ పేజీ చూడండి)

మగువలకు ఒక మాట!



అయిగురేండ్లయినా అరువది యేండ్లయినా మీ వెంట్రుకలు నల్లగా, ఒత్తుగా నిగనిగలాడుచుండగలవు. ఏవయసులోనైనా వెంట్రుకలు రాలకుండుటకు, నెరియకుండుటకు ఒకేఒక సాధనం—కేశవర్ధని, అందుచేత నేటినుండే "కేశవర్ధని" వాడుటకు మొదలుపెట్టండి.

కేశవర్ధని షాంపూ

వెంట్రుకలను శుభ్రముగా, సువాసనగా నుంచును.

అంజన్ (కాటుక)

కంటికి కాంతి, చలువ, అందము నిచ్చును.

కేశవర్ధని ప్రాడక్ట్సు

క్రాస్‌కట్ రోడ్ :: కోయంబత్తూరు

# ★ ఎఱ్ఱ తేలు ★

(35 వ పేజీ తరువాయి)

దారాన్ని బిడుస్తూ తేలు తూములోంచి అవతలి వేపు కొస్తే చూడాలనుకుంటు న్నాడు.

వెళ్ళగానే అతను ఓ ఘోర దృశ్యం చూశాడు. వసంత తలంటిపోసుకుని వదులుగా వేసుకున్న జెడమీద తేలు ఉంది! వసంత పాపం చూసుకోక తేలు బయటికి వస్తుందని తూములోకి చూస్తోంది.

'దొరికిందిరా దొంగ' అనుకున్నాడు. 'తేలేది?' అన్నాడు. వసంత ఉలిక్కిపడి ఆ దారాన్ని ఇవతలికి లాగింది. దారంకొసని తేలు లేదు. ఆశ్చర్యంతో అక్కడే, అలాగే ఉండిపోయింది వసంత.

రాజారావు తేలుని ఓ కంట కనిపెడ్తూ, 'పారిపోయింది' అన్నాడు, కుర్రాడితో 'నీకు సున్నా వచ్చింది' అనే మేస్టారిలా. 'శుంఠ మొహం' చేసుకుని ఇంట్లోకి నడిచి వెళ్ళిపోయింది వసంత పిల్లలతో 'తేలుని వెతికించండ్రా. ఏ గోలు కిందో దూరి ఉంటుంది' అని గట్టిగా చెప్పి వసంతని ధీమాగా అనుసరించాడు రాజారావు. ఇప్పుడు వసంతకి తనని ఏమీ అనడానికి హక్కు లేదు. ఎందుకంటే, ఆమె గొప్పగా తన తేలుని ఎక్కడో జారవిడిచింది; అదీగా తేలు ఆమె జెడమీదే ఉంది. ఆమెని రక్షించాలని తను వచ్చాననచ్చు

గదిదాటి వరండాలోకి వెళ్ళాక రాజారావుని చూసింది వసంత. "........?!" అని అడిగినట్లు చూసింది.

'నీ జెడమీద ఉంది తేలు. తీద్దామని,' శుభవార్త వెల్లడిచేశాడు.

ఆమె కంగారుపడబోతుంటే ఆపి, జాగ్రత్తగా కొండికి పైగా పట్టుకుని తేలుని తీసేశాడు రాజారావు. కుట్టడమూ చేతకాక, పారిపోవడమూ చేతకాక తేలు కంగారు పడుతోంది. అతన్ని కూర్చోమనడమూ చేతకాక, పొమ్మనడమూ ఇష్టంలేక వసంత చాలా ఇబ్బంది పడుతోంది.

"వసంతా! నే చెప్పేదంతా వింటావా లేక తేలుచేత మొహంనిండా కరిపించేసుకోనా? మొహం ఉండ్రంలా అయి, కుమిలి చచ్చిపోతాను," అన్నాడు రాజారావు. తేలు గింజుకుంటోంది.

వసంత నవ్వేసింది. తేలు కుడుతుంది కాని, కరవదని ఆమె విశ్వాసం. ఐనా వింటానని తల ఆడించింది.

'మీ బామ్మ ఇంట్లో లేదుగా?'

'లేదు.'

'అయితే విను,' అన్నాడే కాని అతనికి ఎలా చెప్పాలో తెలీలేదు. 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని ముందే చెప్పేస్తే నిద్రపోతున్న ప్రేయసిని రాళ్ళతో కొట్టి లేపినట్లుంటుందనుకున్నాడతను. అందుచేత అక్కడున్న మంచంమీద కూర్చుని పిచ్చిగా ఆమె మొహంలోకి చూస్తూ ఉండిపోయాడు.

తనకి వారంరోజులు ఎంత తపించినా కనపడని మొహం! 'ఏం చెప్పాలి, ఎలా చెప్పాలి ..' ఏమీ తోచదు.

ఐదు నిమిషాలు. తేలు అతని వేలుని చుట్టి మరీ వేళ్ళాడుతోంది. రాజారావుకి తెలిసిపోయింది: తను వసంతకి ఏమీ చెప్పనక్కర్లేదు.

వారం రోజులూ పడ్డబాధని తల్చుకుంటూ, ప్రయత్నం లేకుండానే వచ్చిన ఏడుపు గొంతుతో 'ఈ వారం రోజులూ నన్నెంత ఏడిపించావో తెలుసా?' అన్నాడు.

"తెలుసు" టక్కున చెప్పేసింది వసంత.

"చాలు" అనుకున్నాడు రాజారావు; ఆమె చెయ్యికోసం తన ఎడం చెయ్యి చాపాడు. ఇంగ్లీషు సినిమాలు బాగా చూసిన అమ్మాయి కావడంచేత వసంత తన అరచేతిని ఎంతో అందంగా, వయ్యారంగా అందించింది "ఈ తేలు సాక్షిగా..." అంటూ ఆ అరచేతిని ముద్దు పెట్టుకున్నాడు, తనంటే తనకి నమ్మకం కుదిరిన రాజారావు. ★

# చంద్రమ్మ స్వయంవరం

(9-వ పేజీ తరువాయి)

నుంచి పెద్ద గుంపొకటి వూర్లోకి వస్తున్నది. ఆ గుంపు తిన్నగా ప్రెసిడెంటు గారింటి దగ్గరకువచ్చి ఆగింది. ప్రెసిడెంటు చుట్ట కాల్చుకుంటూ బయటకొచ్చి చూసి ఆశ్చర్య పడిపోయాడు.

వరిసిగాడి పైమీదున్న పెద్దాపురం కండువాకొస చంద్రమ్మ నీలంరంగు పువ్వుల చీర తాలూకు పయిటకొంగుకి ముడిపెట్టి వుంది. చంద్రమ్మ తలవంచుకుని వుంది. వరిసిగాడు మాత్రం అందరివేపు సగర్వంగా చూస్తూ ఠీవిగా నిలబడ్డాడు.

"ఏగోయ్ వరిసిగా! స్వయంవరంలో గెల్చేవేంటి?" ప్రశ్నించేడు ప్రెసిడెంటు.

వరిసిగాడు ముసిముసి నవ్వులు నవ్వి ఒకసారి చంద్రమ్మవేపు దర్జాగా చూశాడు. ఇద్దరూ ప్రెసిడెంటుగారి కాళ్ళకు నమస్కారం చేశారు.

ఇద్దర్నీ ఆశీర్వదించి "యింక మీరెళ్లండి! మీ అయ్యకి వాళ్ళకి నేను చెప్తాను" అన్నాడు ప్రెసిడెంటు.

ఇంటికెళ్ళి చంద్రమ్మ మరిడమ్మకు జరిగిన సంగతంతా చెప్పింది. మరిడమ్మ ఆమె దగ్గరున్న వరిసిగాడి కండువా తీసుకుని పోలయ్య దగ్గిరకెళ్ళి పెళ్ళి ముహూర్తం నిర్ణయించుకుని వచ్చింది.

మరికొన్ని రోజులకు పెళ్ళయిపోయింది.

* * *

పొలాలు కోతలు పట్టేరు. వరిసిగాడికి యింటికి రావడానికైనా తీరుబాటు చిక్కడం లేదు. చంద్రమ్మ అన్నం పట్టుకుని పొలమెళ్ళింది. పెద్దబుగతగారి తోట లోంచి అవతలికెళ్ళేసరికి పెద్దబాదం చెట్టు పక్కనుంచి ఎవరోవచ్చి ఆమె చెయ్యిపట్టుకున్నారు.

ఆమె గతుక్కుమంది. ఎవరా అని చూసేసరికి వరిసిగాడు!

"నువ్వేనా? గుండె గతుక్కుమన్నాది" అంది చంద్రమ్మ చెట్టునీడని కూర్చుంటూ.

"అవును నువ్వన్న మాటలు మర్చిపోనావేటి? చేతనయితే చెంగుకట్టి చెయ్యట్టుకోమన్నావుగా? ఎలాగయితే నేం చెంగుకట్టేను కదూ?" అన్నాడు గర్వంగా.

"ఆ రోజు సంబరం సందట్లో వుండిపోనాను. కాని లేకపోతే రెండో చెంపకూడ ఛెళ్ళుమనేది"అంది పాతదెబ్బ జ్ఞాపకంచేస్తూ.

"దెబ్బకొట్టుంటే నాకు బగులు మా బంగారానికి తగుల్ను" అన్నాడు మెల్లిగా.

"నిన్ను కొడితే దానికి తగల్డమేంటి" అంది అసలు జరిగిన మోసం అర్థంచేసుకోలేక చంద్రమ్మ.

"అదిలే యిప్పుడు చెప్పినా ఫరవాలేదు. అసలా చెంగుకట్టింది నేనుకాదు. సుబ్బి బంగారం దొంగతనంగా కట్టింది. బయటికొచ్చేక నేను వెనకనుంచొచ్చి నువ్వు దాంతో మాట్లాడుతూ వుంటే పైమీదేసుకున్నా"నన్నాడు జరిగినదంతా వెల్లడిస్తూ.

'ఆఁ!' అని అన్నంపట్టుకుని అలాగేవుండిపోయింది చంద్రమ్మ!. ★

## విదేశీ సహాయం

వైద్యశాస్త్రవేత్త ఆర్థికశాస్త్రవేత్తతో:

"ఈ ఇన్‌ఫ్లూయెంజా-మనకి అమెరికానుంచి దిగుమతి అయిందండి."

ఆర్థికశాస్త్రవేత్త: "చచ్చాం. దీనికి ఫారిన్ ఎక్స్ఛేంజి నష్టం మరెంతో?"